
సరస్వతీదేవిగా దుర్గామాత


సరస్వతీదేవి అలంకారంలో వాసవీమాత


హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తదితరులు

సరస్వతీదేవిగా దుర్గామాత

మణికొండ: దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం అమ్మవారు సరస్వతీదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన దుర్గామాత మంటపాలు, మణికొండ ఓయూ కాలనీ దుర్గామాత ఆలయం, పంచవటి కాలనీ పరిధిలోని శ్రీ లలితా కామేశ్వరస్వామి దేవాలయం, గండిపేట గండమ్మ ఆలయాలలో ప్రతిరోజు ప్రత్యేక పూజలు, హోమాలు, అర్చనలు, అన్నదానాలు చేస్తున్నారు. శుక్రవారం పంచవటి కాలనీలోని అమ్మవారి దేవాలయంలో నిర్వహించిన చండీహోమంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు సీతారాం, రెడ్డి ఫౌండేషన్ నాయకుడు రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.


బీఎం శ్రేయా హోమ్స్ గేటెడ్ కమ్యూనిటీలో సరస్వతీదేవి పూజ


మణికొండ ఓయూ కాలనీలో..


నార్సింగిలో..


పంచవటి కాలనీలో.. చండీహోమం

బతుకమ్మ కుంటల పరిశీలన

బండ్లగూడ: ప్రజలు దసరా, బతుకమ్మ పండుగలను ఆనందోత్సవాల మధ్య ఘనంగా చేసుకోవాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర వెల్లడించారు. బైరాగిగూడ, గంధంగూడ, హైదర్షాకోట్, అభ్యుదయనగర్, కాళీమందిర్ తదితర ప్రాంతాలల్లో బతుకమ్మ కుంటలను పరిశీలించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, శానిటరీ జవాన్లు వెంకటేష్, రామాంజులు, నరేందర్, సిబ్బంది రాము, శివానంద్ తదితరులు పాల్గొన్నారు.


బతుకమ్మ ఘాట్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ బి.శరత్‌చంద్ర


హైదర్షాకోట్‌లో వివేకానంద ట్యుటోరియల్, చెస్ అకాడమీని ప్రారంభిస్తున్న బండ్లగూడ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి

ఎంసీపీఐ (యు) అభ్యర్థిగా కామ్రేడ్ హరీష్‌గౌడ్



రాజేంద్రనగర్: ఓంకార్ భవన్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో బీఎల్‌ఎఫ్ భాగస్వామ్య పక్షాలు బలపరిచిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎంసీపీఐ (యు) అభ్యర్థిగా కామ్రేడ్ నల్లగొప్పుల హరీష్‌గౌడ్‌ను ఎంసీపీఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, బీఎల్‌ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్రకాశ్‌లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా హరీష్‌గౌడ్ మాట్లాడుతూ... బీఆర్‌ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం సమగ్ర అభివృద్ధి సాధించడం కోసం బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్‌ఎఫ్) పని చేస్తుందన్నారు.

శుభాకాంక్షలు



మణికొండ: త్రిపుర గవర్నర్‌గా నియమితులైన మాజీ ఎమ్మెల్యే నల్లు ఇంద్రసేనారెడ్డిని శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.అంజన్‌కుమార్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు, మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ కె.నరేందర్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జి మల్లారెడ్డి, నియోజకవర్గ నాయకులు కొమరయ్య, మున్సిపాలిటీల అధ్యక్షులు సి.బీరప్ప, మహేందర్ పాల్గొన్నారు.

అత్తాపూర్: త్రిపుర గవర్నర్‌గా నియమితులైన బీజేపీ సీనియర్ నాయకులు, మలక్‌పేట్ మాజీ ఎమ్మెల్యే నల్లు ఇంద్రాసేనారెడ్డిని శుక్రవారం బీజేపీ సీనియర్ నాయకురాలు కొమ్మిరెడ్డి ఉమామహేశ్వర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.



బతుకమ్మ సంబరాలు

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బండ్లగూడ జాగీరు ఓల్డ్ గ్రామం, శివాజీ యూత్ బిల్డింగ్ ఆవరణలో బతుకమ్మ ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఉత్సవాలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, శంషాబాద్ చైర్పర్సన్, గండిపేట్ బీఆర్‌ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


ఎంజీఐటీలో బతుకమ్మలతో అధ్యాపకులు, విద్యార్థినులు

మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు

అత్తాపూర్: ప్రభుత్వం నిషేధించిన మత్తు పదార్థాలు, సుంకం చెల్లించని మద్యం నిలువలపై దాడులు నిర్వహిస్తూ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని శంషాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ గంద్ర దేవేందర్ రావు అన్నారు. ఉప్పర్‌పల్లిలోని తన కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ... ఎన్నికల నేపథ్యంలో విధి విధానాలను తప్పకుండా పాటించాలన్నారు. గంజాయి, మత్తునిచ్చే సిగరెట్లు, చాకెట్లు విక్రయించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన శంకర్


మంత్రి హరీష్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన శంకర్

మణికొండ: అంబర్‌పేట నాయకుడు శంకర్ శుక్రవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో మంత్రి హరీష్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అంబర్‌పేట నుంచి మరోసారి ఎమ్మెల్యే వెంకటేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు.

పోలీస్ అకాడమీలో యూఎస్ ఇన్వెస్టిగేషన్ బృందం



బండ్లగూడ: రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీని శుక్రవారం యూఎస్ ఓవర్సీస్ క్రిమినల్ ఇన్వెస్టిగేషన్స్ ప్రతినిధులు సందర్శించారు. ఇన్వెస్టిగేషన్స్ ఓవర్సీస్ అబ్రహాం రామిరేజ్, హెడ్ కన్సులేట్ ఎరిస్ ఫిషర్‌లతో సమావేశమైన డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇన్వెస్టిగేషన్‌కు సంబంధించి సహకారం అందించడానికి ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. డిప్యూటీ డైరెక్టర్ అనసూయ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఇండక్షన్ ట్రైనింగ్ 29, 931, 1,10,489 ఇన్ సర్వీస్ శిక్షణ అందించామని తెలిపారు. అనంతరం అకాడమీ మహిళా అధికారులు, సిబ్బంది, ట్రైనీ ఆఫీసర్లతో కలిసి బతుకమ్మ ఉత్సవంలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

అత్తాపూర్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ.... రానున్న సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచించిన అభ్యర్థిని గెలిపించుకొని రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. దొంగలు పడిన విధంగా బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారనే విషయం రాష్ట్ర ప్రజలు గ్రహించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

ఆహ్వానం



మైలార్‌దేవ్‌పల్లి: కాటేదాన్ శ్రీ గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరగనున్న దసరా మహోత్సవాలకు బీఆర్‌ఎస్ అభ్యర్థి టి ప్రకాష్‌గౌడ్‌ను శుక్రవారం తన నివాసంలో కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో మునగపాటి చంద్రయ్య, పులిజాల వివేక్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.